తప్పని 'శిక్ష'

మెలకువ వచ్చింది. టైం పదకొండు. నీళ్ళలో చినుకులు పడుతోన్న శబ్దం స్పష్టంగా తెలుస్తోంది. ఆకాశం మెరుస్తోంది.

సరిగా నిద్రపట్టట్లా... పడుకొని గంట కూడా కాలేదు. రెండుసార్లు మెలకువ వచ్చిందవుడే. చలికి ఒక్కసారి ఒళ్ళు జలదరించింది. కిటికీ తలుపులు మూసేశాను. ఫాన్ కట్టేశాను. హేంగర్‌కి వేలాడుతోన్న మాసిపోయిన చొక్కానే వేస్కున్నాను.

సీత వుంటే ఉతికిపెట్టేది.

ఇలాంటి చల్లని వాతావరణంలో వేడి వేడి పకోడీలు తింటోంటే – అదో గొప్ప ఫీలింగు.

సీత వుంటే చేసిపెట్టేది.

అవునూ–

సీత నన్నెందుకు మోసం చేసింది?

ఇది అంతుపట్టని ప్రశ్న అయి కూర్చుంది.

తనకేం ద్రోహం చేశానని, తనకేం తక్కువ చేశానని నాకు గిట్టనివాళ్ళ గుమ్మం ఎక్కింది? నమ్మకద్రోహం, విశ్వాసఘాతుకం అంటే ఇదే.

ఓసారి పక్కకి చూశాను. డబల్ కాట్ సగం ఖాళీగా వుంది. అది సీత ప్లేసు.

సీత కొంచెం తక్కువ ఎక్కువల్లో నన్ను వెన్నుపోటుపొడిచింది.

పెళ్ళయ్యి యిప్పటికి అయిదోనెల–

అప్పుడే ఇంతటి మెంటల్ సెపరేషనా?

లవ్‌మారేజ్ చేసుకున్న మా మధ్య ఇలాంటి సంఘటన చోటుచేసుకుందంటే ఎవరయినా నవ్వుతారు.

పదిరోజులు పడుతుందనుకొని బ్యాంకు పనిమీద హైదరాబాదు వెళ్ళాను.

అక్కడినుంచి ఏం తెమ్మంటావని సీతనడిగాను. నెమలికంఠంరంగు చీర తెమ్మంది. ఓకే అన్నాను.

రావాల్సిన ఆఫీసర్లు రాని కారణంగా జరగాల్సిన పనులన్నీ కాన్సిలైపోయాయి. షాపింగ్ చూసుకొని రెండోరోజే ఇంటి ముఖం పట్టాను.

తీరా ఇంటికొచ్చి చూస్తే–

తాళం వేలాడుతూ కనిపించింది. కాంపౌండ్‌లో తాళం చెవి ఇచ్చిందే మోనని అందర్నీ అడిగి చూశాను. భారతిగారు చెప్పారు – తాళాలు గోపాలరావుగారింట్లో ఇచ్చినట్లు. సీతే చెప్పమందట.

గోపాలరావంటే సీతావాళ్ళ చిన్నాన్న.

వాళ్ళింటికి వెళ్ళాను. తాళాలిస్తూ చిన్నత్తగారు చెప్పిన మాటలు విని ఆశ్చర్యపోయాను.

--- వాన కురుస్తూనే వుంది.

నాకు గిట్టనివాళ్ళంటే నా మేనమామ, మేనత్త. నన్ను చిన్నప్పట్నుంచీ వాళ్ళే పెంచారు. కన్నవాళ్ళకంటే బాగా పెంచారు. కనక వాళ్ళే నా తల్లిదండ్రులు. అంతవరకూ ఓకే.

నాకిష్టమైన అమ్మాయిని పెళ్ళిచేసుకుంటానంటే ఒప్పుకోకుండా, పెళ్ళి చేసుకుంటున్నానంటే అక్షింతలు వేయడానికి కూడా రానివాళ్ళని నేను గిట్టనివాళ్ళుగానే జమచేశాను.

పిల్లల ఇష్టాఇష్టాలను గుర్తించడం పెద్దవాళ్ళ బాధ్యత కాదా? సెంటిమెంట్స్‌ని పిల్లల మీద రుద్దాలనుకోవడం ఏమంత మంచి పని?

వాళ్ళమ్మాయిని నాకు కట్టబెడదామని చూశారు. నాకిష్టంలేదని కరాకండీగా చెప్పాను. మరి ఎవరంటే ఇష్టం అని అడిగితే సీత అని చెబుతామనుకున్నాను. కానీ సంభాషణ కట్ అయిపోయింది. మామయ్యవరకూ ఓకే. మెలికంతా అత్తయ్యలోనే వుంది. ఆ ఇంటికెళ్ళింది సీత.

పోనీ వాళ్ళేదో ఢాదస్తానికి పోయారనుకుందాం. సీత అక్కడికి వెళ్ళడమేమిటీ? అందరూ ఒకటయ్యారు. నేను ఒక్కడినీ ఒకటయ్యాను. నేను

నమ్ముకున్న సీత సైతం నాకు హాని చేసింది.

... ... వాన కురుస్తూనే వుంది.

మా ప్రేమ ముదిరి పాకాన పడి నప్పటినుంచీ, పెళ్ళి చేసుకుందామని డిసైడ్ చేసుకున్నప్పటినుంచీ సీత చెబుతూనే వుంది. పెళ్ళయిన తర్వాత వెంటనే 'తన' అత్తారింటికి వెళ్ళాలని. అప్పట్లో ఓకే అన్నాను. అత్తయ్య, మామయ్య నా ఇష్టాన్ని కాదంటారని నేనారోజు ఊహించలేకపోయాను. కథ అడ్డం తిరిగింది. ఓకే అన్న నా మాట మాత్రం మిగిలింది. అదే విషయం తర్వాత చాలాసార్లు అడిగింది. కుదరదని చెప్పాను.

సీతని పెళ్ళి చేసుకున్నాకా ఆమెనింతవరకూ 'తన' అత్తారింటికి తీసుకెళ్ళలేదు. ఆ విషయంలో నేను నిజంగా పిరికివాడినే అయ్యాను. కాలమే ఏ అగాధాన్నయినా పూడుస్తుందనే ఫిలాసఫీని నమ్మాను. సీతతో అదే అన్నాను. ఆమె ఒప్పుకోలేదు. మొండిపట్టుపట్టింది. ఆఖరికి ఓసారి చిరాకేసి 'నేస్తాను. వెళ్తే నువ్వెళ్ళు' అన్నాను.

ఆ మాటల్నే తను పర్మిషన్గా తీస్కుందా?

వర్తమానం చేదుగా వుంది.

అందుకు విరుగుడు తీపి.

అది గతంలో వుంది. దాన్నోసారి నెమరువేస్కోవాలి.

... వాన కురుస్తూనే వుంది.

* * *

వాన కురుస్తోంది – నేను నిద్రలేచేసరికి.

ఆఫీసుకి తొమ్మిందింటికి వెళ్ళాలి. మంచం మీంచే టైం చూశాను. ఏడున్నర. వంటింట్లోంచి వినిపిస్తున్న సంభాషణనుబట్టి అక్కడ పూజ జరుగుతోందని అర్థమవుతోంది.

ఏమిటో విశేషం?

అన్నట్టు వరలక్ష్మీవ్రతం!

లేచి, బ్లాంకెట్ మడతపెడుతూ ఓసారి కిటికీలోంచి 'రెంజెసీ' కోసం చూశాను. కనిపించలేదు. ఇంకా నిద్రలోనే వుందేమో!

'రెంజెసీ' అంటే రెండుజెళ్ళ సీత.

నేను ఆమెని మొట్టమొదటిసారి చూసినప్పుడు రెండుజెడలు వేసుకొని వుంది. ఆమె పేరు సీత. వెరసి రెండుజెళ్ళ సీత. కట్చేసి 'రెంజెసీ' మాత్రం వుంచాను. ఓసారి ఆమెతోనే అన్నాను. నవ్వి వూరుకుంది.

బ్రష్‌కి పేస్టు పెట్టుకుంటూ ఓసారి వంటింట్లోకి తొంగి చూశాను.

అక్క అడిగింది ఆఫీసుందా అని.

ఉందన్నాను. కుక్కరు పెట్టమని బావని ఆదేశించింది.

నాకు 'బాక్స్' ఇవ్వాలనే ప్రయత్నం.

'వద్దులే బావా ... బయట చేస్తాలే' అన్నాను.

బయటికొచ్చి చూశాను.

దేవతా దర్శనం అయింది. సీత 'స్లీపింగ్ బ్యూటీ'గా కనిపించింది. ఒళ్ళు విరుచుకునేదే – నేను కనిపించగానే ఆ ప్రయత్నం విరమించుకుంది.

ముందుగా నేనే నవ్వాను. తర్వాత తను నవ్వింది.

పాచిమొహాలతో పలకరింపులు!

తొమ్మిదింటికి బయలుదేరాను. గేటు దగ్గరకి వచ్చిన తర్వాత గుర్తొచ్చింది – బస్‌పాస్ మార్చేసిన షర్టుజేబులో వుండిపోయిందని.

వెనుదిరుగుతోంటే–

'తను' పిల్చింది.

సీత ... రెంజెసీ!

వాళ్ళ పోర్షన్లోంచి అటూ ఇటూ చూస్తూనే మెట్లు దిగింది. తన చేతిలో వున్న టిఫిన్‌బాక్స్ నాకందించింది. ఓ చిర్నవ్వు విసిరింది. బాక్స్ వేడిగా వుంది. థాంక్స్ చెప్పే ఛాన్స్ నాకివ్వకుండా లోపలికి దూరేసింది.

తలంటుకున్నట్టుంది ... ఇంకా జెడ వేసుకోలేదు. పాల నురుగులాంటి తెల్లటి కాటన్ చీర కట్టుకుంది. అచ్చు బుట్టబొమ్మలా వుంది. అదే రంగు జాకెట్‌లోంచి తెల్లటి బ్రా స్పష్టంగా కనిపిస్తోంది.

–మాంచి రొమాంటిక్ లుక్!

వెనక్కి వెళ్ళి పాస్, బ్యాగ్ తెచ్చుకొని ఆఫీసుకు వెళ్ళిపోయాను. నేను ట్రెయినింగ్ విశాఖలో తీసుకున్నాను.

నాకు సీతపట్ల అమితమైన ఇష్టం ఏర్పడ్డానికి, సీత తన ప్రేమని ఎస్టాబ్లిష్ చేయడానికి ఆ సంఘటన సహకరించింది.

అంతకుముందైతే ఏదో చిన్నగా చూస్కోడాలూ, తర్వాత తలలు దించేసుకోడాలూ, ముసిముసినవ్వులు నవ్వుకోడాలూ అయ్యాయిగానీ ఇలాంటివేం జరగలేదు.

ఆరోజు నాకు చాలా ఆనందంగా గడిచింది.

బాక్సులో సీత సర్దింది అన్నం కాదు అనురాగం. నంచుకునేందుకు వేసింది ఆవకాయ కాదు ఆప్యాయత. ఓ తెలియని అనుభూతి నన్ను కట్టిపడేసింది. అంతవరకు మేం మాట్లాడకున్నది ఒక్కేసారి.

అమెరికన్ హాస్పిటల్‌లో.

అక్కడ ఓ ఆచారం వుంది.

అందులో చేరిన పేషెంట్ సక్సస్ ఫుల్‌గా తిరిగి వెళ్తోంటే, మేరీమాత విగ్రహంముందు ఓ కొవ్వొత్తి వెలిగించాలి.

మా ఫ్రెండ్ ఆరోజు డిస్చార్జి అవుతున్నాడని తెలిసి చూడ్డానికి వెళ్ళాను. అతను గదిలో లేడు. అతడి తండ్రి చెప్పారు – కొవ్వొత్తి వెలిగించడానికి వెళ్ళాడని. అక్కడకు వెళ్ళాను.

అక్కడ కనిపించింది 'రెంజెసీ' ఉరఫ్ సీత.

నేను మా ఫ్రెండ్‌తో మాట్లాడుతున్నంతసేపూ క్రీగంట ఆమెని చూస్తూనే

గుజ్జన గూళ్ళు అంటే ఏమిటి?

మన పిల్లలు ఒకరికి ఎదురుగా మరొకరు నిలిచి, చేతులు పరస్పరం పట్టుకొని పైకి ఎత్తి వుంచుతారు. మిగిలిన పిల్లలు వరసగా పాట పాడుతూ ఆ ఎత్తిన చేతుల ద్వారా దూరిపోతూ వుంటారు. ఆ పాట అయిపోయినప్పుడు ఎత్తిన చేతులు క్రిందికి దించి అప్పుడు ఆ చేతుల మధ్యలో వున్న వారిని బంధిస్తారు. ఈ ఆటను మన కళాకారులు 'గుజ్జన గూళ్ళ' ఆటగా అభినయించారు.

దీనికి ప్రధాన కారణం ఏమంటే ఈ పదం మన నిత్య వాడుకలో లేకపోవడమే! ఇంతవరకూ గుజ్జన గూళ్ళు అంటేఏమిటి?

శిశువులకు 6 నెలల ప్రాయంలో అన్నప్రాసన చేస్తారు. శిశువులు తినడానికి – మ్రింగడానికి తగినట్లుగా అన్నాన్ని తయారు చేస్తారు. కొద్దిగా బియ్యాన్ని బెల్లం వేసి మెత్తగా వుడికిస్తారు. దానిలో నెయ్యి కలుపుతారు. అప్పుడు అది మెత్తగా గుజ్జులాగా వుంటుంది. ఆ గుజ్జులాంటి అన్నాన్ని కొద్ది కొద్దిగా బొటన వ్రేలిపై వుంచి శిశువులకు అందిస్తారు (గోరుముద్దలు). శిశువులను మాటల్లో పెట్టి, పాటల్లో వుంచి అన్నాన్ని తినిపిస్తారు. ఇది తల్లులకు కొత్తేమీ కాదు. గుజ్జురూపంలో వున్నకూడు అది. గుజ్జు – కూడు అనే రెండు పదాలు కలిసి 'గుజ్జనగూడు'గా వాడతారు. శిశువులు తినడానికి వండే మెత్తని పరమాన్నమే గుజ్జనగూడు.

గుజ్జన గూళ్ళ ఆట అంటే ఏమిటి?

మన పిల్లలు పెద్దలను అనుకరిస్తూ వుంటారు. తల్లిలా, తండ్రిలా, అన్నలా, బడిపంతులులా, పోలీసులా ఇలా వారికి అనుభవం వున్న అనేక పాత్రలను వాళ్ళు అనుసరిస్తూవుంటారు. పెద్దలలాగా అభినయిస్తూ –ఆటల ఆడుతూవుంటారు. వాళ్ళు బొమ్మల పెళ్ళిళ్ళు చేస్తూవుంటారు. తరచుగా వారే స్వయంగా చిన్న చిన్న పాత్రలు సేకరించి బియ్యం, పప్పు, బెల్లం, కారం, ఉప్పు వంటి పదార్థాలు సేకరిస్తారు. ఆ వస్తువులతో పులగం, పరమాన్నం వంటి వంటకాలు చేస్తూవుంటారు.

ఇలా పిల్లలు కూడా గుజ్జులాగా కూడును వండే పద్ధతి ఒక క్రీడగా గుర్తించి దానినే 'గుజ్జన గూళ్ళ' ఆటగా అభివర్ణించడం జరిగింది. కనుక శిశువులు అన్నం వండే ఆటనే గుజ్జన గూళ్ళ ఆటగా గుర్తించవలసి వుంది.

భాషను ఉపయోగించేవాళ్ళు, భాషను బోధించేవాళ్ళు, పండితులు ఇలాంటి తమాషాలను గుర్తించి పత్రికా ముఖంగా అందరికీ అందించడం, అలరించడం, అనుమానాలు తొలగించడం చాలా అవసరం. నిజమే గదా!

–జి.వెంకటస్వామి

వున్నాను. ఎవరో పెద్దామెతో మాట్లాడుతోంది. ఆ పెద్దామె వెళ్ళిపోయాకా–

ముందు నేనే పలకరింపుగా నవ్వాను. తనూ నవ్వింది. తను నవ్వుతోంటే బుగ్గమీద పడే సొట్ట భలే అందంగా వుంటుంది.

పసుపురంగు శంకరాభరణం పరికిణీ, నలుపురంగు ఓణీ ... సీత నలుపుగా వుంటుందనేమాటేగానీ చాలా అందంగా వుంటుంది. ఎర్రగా వుండి కూడా అందంగా వుండేవాళ్ళు, వుండనివాళ్ళూ వున్నట్టే – నల్లగా వున్నా కూడా కొందరు అందంగా కనిపిస్తారు.

ఆమెకు దగ్గరగా వెళ్ళాను. తలొంచుకుంది. ముత్యాలదండని మెడచుట్టూ తిప్పతోంది. నేను దగ్గరయ్యాకా ఓణీ చివర్ని మడతపెడుతోంది.

"నిన్న సాయంకాలం ఆఫీస్ నుంచి వచ్చినర్వాత అక్క నీకిచ్చిన తాళాలు తెచ్చి ఇస్తానేమోనని ఎంతసేపు వెయిట్ చేశానో తెల్సా? గుమ్మానికి జారబడి అలానే నలభై నిమిషాలు నిలబడి వున్నాను" అన్నాను జాలిగా మొహం పెట్టి. కొంచెం నటించాను.

రెంజేసీ మొహం పైకెత్తింది. "సరిగ్గా మీరొచ్చే టైముకే అమ్మ నాకేదో పని అప్పచెప్పింది. తప్పించుకుందామని ఎంత ప్రయత్నించినా వీలుకాలేదు. ఆయాం సారీ ... కాళ్ళు బాగా నెప్పెట్టాయా?"

మా ఫ్రెండ్ కొవ్వొత్తి వెలిగించే పని అయింది. అతడిని నేనూ అనుసరించాను. తనూ వెళ్ళిపోయింది.

అదే మేం మాట్లాడుకోవడం. తర్వాత ఇంటి దగ్గర వీలైనపుడల్లా నేనే (వీలుకాకపోతే కల్పించుకుని మరీ) మాట్లాడేవాడిని.

నైటీ వేసుకోవద్దన్నాను. మానేసింది. సాధ్యమైనంతవరకూ చీరలే కట్టుకోమని చెప్పాను. అలానే చేసింది. వాచీని మణికట్టు లోపలివైపునకు పెట్టుకోమన్నాను. ఒప్పుకొంది.

కొన్నిరోజులు గడిచాకా–

మానసికంగా ఏదో 'అనీజీనెస్' ఫీలయ్యాను.

సంధ్యారాగం చంద్రహారతి పడుతోన్నవేళ ...

మనకచీకటి మధ్యమావతి పాడుతోన్నవేళ ...

శరీరంలో వున్న ధైర్యాన్నంతటినీ పోగుచేసి

బెరుకు కంఠంతో చెప్పాను. 'ఐలవ్ యూ' అని.

తను 'ఐ టూ' అంది.

గడియారం శుభసూచకంగా గంటలు కొట్టింది.

రెంజేసీ నుంచి ఆ సమాధానం నేనూహించిందే.

అమ్మయ్య ...

మనసు తేలిక పడింది.

* * *

వాన కురుస్తూనే వుంది.

టైం పన్నెండు.

అంత ధైర్యంచేసి ఆ మాటలు సీతతో అన్నది నేనేనా అనిపించింది. ఆ మాట అనడానికి ఎంత ధైర్యం కావాలేమిటని ప్రశ్న వచ్చిందంటే – నాకైతే ఎంతైనా కావాలనే చెబుతాను. ఆ మాత్రం ధైర్యం గతంలో నేనెన్నడూ చేయనిది.





మనకు కావాల్సిన వస్తువుకీ, మనకూ మధ్య వున్న దూరాన్ని కాలం పూడుస్తూనే వుంటుందని ఎక్కడో చదివిన గుర్తు.

ఆలస్యం చేస్తే పోగొట్టుకుంటానేమోననే ఆలోచన నాకు సంబంధించిందేనైనా సీత స్ఫూర్తినిస్తేనేగానీ మాటల రూపంలో బయల్దేరలేదు. టూ సైడెడ్‌గా వుండేందుకు ఎదురుచూడడంలోనే కొంతకాలం గడిచింది నాకు. తను కూడా తన ప్రేమని ఇనీషియేట్ చేస్తేగానీ ముందడుగు వెయ్యబుద్ధికాలేదు.

నావికాని విషయాల్లో నేనెన్నడూ తలదూర్చలేదు. నా విషయంలోనైనా నేను పట్టించుకోవాలి. ఎవరొచ్చి మా మధ్య దూరాన్ని దగ్గర చేస్తారు? తను ఎలానూ ముందుకు రాలేదు. ఆడది. విధిగా మగాడే ముందు బయటపడాలి.

సీత పచ్చజెండా ఊపింది.

ఆ హరిత స్ఫూర్తి నా చేత 'ఐలవ్‌యూ' అనిపించింది.

మర్నాడు భారతిగారితో విషయం చెప్పాను. ఆవిడ కూడా సీతనే సమర్థించారు. అంతా గూడుపుఠాణిలా అనిపించింది.

'పెళ్ళయ్యాకా ఓ ఆడది అత్తవారింటికి వెళ్ళకుండా ఎంతకాలం ఓపిక పట్టగలదు? మీ వాళ్ళకీ మీకూ కమ్యూనికేషన్‌గాప్ వుంటే దాని నీడ సీతమీద పడడం ఎంతవరకూ సమంజసం? మీరు సృష్టించుకున్న ఒక చిన్న అపార్థం మీ వాళ్ళతో వున్న ముప్పయ్యేళ్ళ అనుబంధాన్నీ చెరిపెయ్యలేదు. ఈ వయసులో మీవాళ్ళు మీమూలంగా సఫరవ్వడం మీకంత శ్రేయస్కరం కాదు. మీకు, మీ వాళ్ళకీ మధ్య వున్న దూరాన్ని తగ్గించేందుకు ఎవరు ముందుకొస్తాను? పరిస్థితి ఎప్పటికీ ఇలా వుండవలసిందేనా? వాటిని లేకుండా చేసేందుకు మీవంతు ప్రయత్నం ఏమిటీ? మీరు దూరమైనంత సులభంగా మీవాళ్ళు మీకు దూరం కాలేరు. సీత మంచిపనే చేసింది. కేవలం మీ ఇష్టాన్ని కాదన్నారని మీ మీద మీవాళ్ళు చూపించిన వాత్సల్యాన్ని మరచిపోయి కృతఘ్నులు కాకండి' అన్నారు భారతిగారు.

ఆవిడ మాటలు నాలో ఆలోచన రేపాయి.

మనలో లోపాలు ఎత్తిచూపడానికయినా, దారి చూపించడానికైనా 'తర్జని' అవసరం.

–అది సీత!

కొంతకాలంగా నెలకొన్న అపార్థాలు, ఏర్పడ్డ దూరాలు లేకుండా చేసేందుకు సీత ముందడుగు వేసింది. ఆమె అడుగుజాడల్లో నేనూ వెళ్తాను. నేనెలానూ వేయలేను. మా ఇంటికి వెడతాను.

సీత అడిగిన నెమలికంఠం రంగు చీరని మాత్రం తప్పకుండా తీస్కెళ్తాను.

– అసలు మధుపర్కాలతోనే వెళ్ళాల్సింది.

కాలచక్రం ఓసారి వెనక్కి తిరిగితే బాగుణ్ణు.

అబ్బా ... ఆశ!